# సెల్యూట్ ఇండియన్ ఆర్మీ

## ఆర్మీ డే సందర్భంగా జై జవాన్ నినాదం, సంక్రాంతికి జై కిసాన్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి...








**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 15**

భారత సైన్యం పరాక్రమాన్ని, ధీరత్వాన్ని గుర్తు చేసుకుంటూ, వారి త్యాగాలను స్మరిస్తూ. మనస్ఫూర్తిగా వారికి సెల్యూట్ చేద్దాం అని జన విజ్ఞానవేధిక రాష్ట్ర నాయకులు పి. స్వరూప రెడ్డి పిలుపునిచ్చారు ఆర్మీ డే సందర్భంగా జనవిజ్ఞాన వేదిక లో జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి మాట్లాడుతూ మన దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ధైర్యంగా, స్వేచ్ఛగా బతికున్నామంటే దానికి ప్రధాన కారణం మనభారత సైన్యం అన్నారు మన దేశ సైనికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, మనల్ని కంటికి రెప్పల కాపాడుతున్నారని. మంచు కొండల్లో, గడ్డకట్టే చలిలో, ఎడారుల్లో, లోయల్లో, జోరు వర్షాలలోను నిద్రాహారాలు మాని మనందరికీ రక్షణ కల్పిస్తున్న మన సైనికులకు సెల్యూట్ చేద్దామంటూ పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్, జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చారని. దేశం లోపల రైతులు పంటలు పండించి, ప్రజల ఆకలిని తీర్చుతున్నారని. అదే విధంగా దేశ సరిహద్దుల్లో సైనికులు నిరంతరం పహారా కాస్తూ, ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారని. అటువంటి సైనికులకు మంచి జీతం, గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 1948 లో చిట్టచివరి బ్రిటిష్ కమాండర్ సర్ ఫ్రాన్సిస్ బచ్చర్ నుంచి భారతీయ సైన్యం తొలి కమాండర్-ఇన్-చీఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ కె.ఎం.కరియప్ప బాధ్యతలు స్వీకరించారని . అందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం " జనవరి 15 వ తేదీన " - " ఆర్మీ డే " ని నిర్వహిస్తారన్నారు . ఆ రోజున దేశ రాజధానిలో ఆరు ఆర్మీ కమాండ్ ప్రధాన కార్యాలయాల్లో పెరేడ్లు , ఇతర మిలటరీ షోలు నిర్వహిస్తారన్నారు

మనదేశ ప్రజల పరిరక్షణకోసం తమ జీవితాలు త్యాగం చేసిన అమరసైనికులకు ఈ సందర్భంగా నివాళులర్పిస్తారన్నారు. భారత దేశ ప్రజాస్వామ్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు ఎంతటి ముఖ్యమయిన పాత్రనయితే పోషించారో , భారత సైన్యము కూడా అంతే సమానపాత్ర పోషించిందనిపేర్కొన్నారు. జనరల్ కోదండర మాదప్ప కరియప్ప స్వదేశీయులతోను , బ్రిటిషర్లతోనూ సత్సంబంధాలు కలిగివుండి జనరల్ రాయ్ బచ్చర్ నుంచి తొలికమాండర్ ఇన్-చీఫ్ గా బాధ్యతలు స్వీకరంచిన తర్వాత సైన్యము సరిహద్దుల్లోను , ప్రకృతి వైపరీత్యాలలోనూ అనేకవిధాల పోరాడిందని . పోరాడుతూనే ఉందన్నారు. పూర్వ కాలంలో రాజులు రథాలు , గుర్రాలు,, ఏనుగులపై నుంచి యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేసారని.ప్రాచీన బారతీయ సాహిత్యంలో , రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖం గా కనిపిస్తాయన్నారు .

చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యాన్ని ఈ సందర్భముగా ప్రస్తావించుకోవాలి . ఆనాటి సైనిక చరిత్రకు ' అర్ధశాస్త్రం ' ఓ ప్రముఖ దర్పణం లాంటిదని. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయని. ఇవి 17 వ శతాబ్దిదాకా సాగాయన్నారు. మౌర్యులు కాలంలో శాంతి స్థాపన జరిగినదని . అశోకుడు శాంతిని కోరుకున్నాడని. బుద్ధుడి బాటలో ఆయన నడిచారన్నారు. మధ్య యుగంలో రాజ్యాల రక్షణ కోసం సైన్యము , సైనిక అవసరాలు , ఆయుధాలు పెరుగుతూ వచ్చాయన్నారు . కాలక్రమేణా దేశంలో బ్రిటిష్ ఆదిపత్యం పెరిగింది అనేక స్వాతంత్ర్య సమరాల అనంతరం బ్రిటిషర్ల నుంచి స్వేచ్ఛ పొందిన నేటి భారత సైన్యము పరిధి భాగా పెరిగినదన్నారు. రక్షణ వ్యయం కూడా పెరిగిందని.సరికొత్త సాంకేతిక పరిజ్ఞానముతో వ్యక్తిగత జీవితాలు పణంగా పెడుతూ దేశాన్ని అన్నివిధాలా కాపాడుతూ ఆపదల్లో ఆదుకునే భారత సైన్యానికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో వారిని గౌరవిస్తూ దేశవ్యాప్తం గా ఆర్మీ డేను గర్వంగా జరుపుకుందాం అన్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు కూడా వారికి తగిన ఉద్యోగ భద్రతను కల్పించాలని. వారికి తాత్కాలిక ప్రతిపదిన గాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

## గిద్దలూరులో నాగుపాము హల్ చల్!





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 15**

గిద్దలూరు పట్టణం రాచర్ల రోడ్డులోని వెంకటేశ్వర కాలనీలో బుధవారం నాగుపాము కలకలం సృష్టించింది. అది గమనించి వెంటనే స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలియపరచగా ఎఫ్ ఆర్ ఓ మధు ప్రియాంక ఆదేశాల మేరకు డిఆర్ఓ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో రెస్క్యూటివ్ ప్రసాద్ , శివ అక్కడికి చేరుకొని చాకచక్యంగా నాగుపాముని పట్టుకొని సురక్షితంగా స్థానిక అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టారు ఈ సందర్భంగా ఎక్కడైనా విష సర్పాలు, కనిపిస్తే తమ రెస్క్యూటివ్ కి తెలియపరిస్తే వెంటనే అక్కడికి చేరుకొని వాటిని పట్టుకుంటామని ప్రజలు ఎవరు భయాందోళన చెందనవసరం లేదని తెలియజేశారు.

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రామభూపాల్ రెడ్డి తనయుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 15**

రాచర్ల మండలంలోని అనుమలవీడు గ్రామములో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి కనుమ నాడు రామాలయంలో రాములవారికి శివాలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డి పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ నాడు రాములవారికి పరమశివుడికి ప్రత్యేకంగా గ్రామంలో పారువేట ,గ్రామోత్సవం నిర్వహించారు. పారువేటను పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కోన పల్లెలో వైభవంగా తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల కుటుంబసభ్యులు





**బేస్తవారిపేట, పెన్ పవర్ జనవరి 15:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని కోనపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించే తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. కనుమ పండుగ పురస్కరించుకొని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం బేస్తవారిపేట మండలం కోనపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుమలనాథ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు, వేదమంత్రాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వామివారిని మండలంలోని పలు గ్రామాల ప్రజలు దర్శించుకుని స్వామివారిది తీర్థప్రసాదలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి





**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 15**

మండలంలోని పోకూరు గ్రామంలో శ్రీ మణికంఠ మెడికల్ అండ్ ఫ్యాన్సీ షాప్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాప్ నిర్వాహకులు శ్రీరామ్ అవినాష్, బాలకృష్ణ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహ , ఘట్టమనేని లక్ష్మీ నరసింహ, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన వీరపనేని వెంకన్న చౌదరి







**దొనకొండలో జనవరి 15 పెన్ పవర్**

మండలంలో నరసింహనాయుడుపాలెం జొన్నలగడ్డ జై రావు సన్నాఫ్ చెన్నకేశవ 70 సంవత్సరములు అకాల మరణం పట్ల దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి మరియు లలిత సాగర్ ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి స్పందించి మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయాన్ని అందించి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులలో 7 సంవత్సరాలు వయసు కలిగిన మతి స్థిమితం లేని మనుమడు పింఛన్ కొరకు ఎదురుచూస్తున్నట్లు అతని పట్ల సానుభూతి చూపించీ కుటుంబం పరిస్థితి అడిగి పలు విషయాలను తెలుసుకొని వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబం కొంతమేర సహాయం చేయగలనట్టు ప్రభుత్వం తరఫున రావాల్సిన రాయితీలను పొందేందుకు నా వంతుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరపనేని వెంకన్న చౌదరి బాబు, మండల టిడిపి నాయకులు షేక్ సుభాని, సింగం నేని హనుమంతరావు, రామగిరి మీరావాలి, పురుషోత్తం సత్యానందం, బత్తుల బాలయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ టీం ఘనవిజయం

**పెద్ద దోర్నాల పెన్పవర్ జనవరి 15**

యర్రగొండపాలెం నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్ లో యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న వైఎస్.ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో బుధవారం జరిగిన మూడవ మ్యాచ్ లో దోర్నాల ఏబీఎన్ టీం మొదట బ్యాటింగ్ లో 40 పరుగులు చేసి తన అద్భుతమైన బౌలింగ్ తో యర్రగొండపాలెం అంబేద్కర్ 11 బుల్లెట్స్ టీం 24 పరుగులతో కట్టడి చేసి 16 పరుగులతో తేడా తో దోర్నాల ఏబీఎన్ టీం ఘన విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా. వెంకట రమణారెడ్డి. క్రికెట్ అభిమానులు క్రికెట్ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

